# పిల్లల కొరకు బైబిలు

## బహుమతులు



# నోవహు మరియు గొప్ప జలప్రవాహము


వ్రాసిన వారు : Edward Hughes

వివరించిన వారు : Byron Unger; Lazarus

అనువాదము చేసినవారు: పూసల రాజు

దత్తత చేసుకున్న వారు : M. Maillot; Tammy S.


కథ 3 నుండి 60


**www.M1914.org**

***Bible for Children,*** *PO Box 3, Winnipeg, MB R3C 2G1 Canada*



అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించుటకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.


**తెలుగు** Telugu

నోవాహు ఒక్కడు మాత్రమై దేవునిని ఆరాధించేవాడు. తక్కినవారంతా దేవునిని అసహ్యించుకొని మరియు తిరస్కరించినవారే. ఒక దినమున, ఒక దిగ్భ్రాంతికరమైన మాటను దేవుడు పలికెను. ఈ దుష్ట ప్రపంచాన్ని నాశనము చెసెదనని, దేవుడు నోవహుకు చెప్పెను. నీ యొక్క కుటుంబము మా త్రమే రక్షించబడును.



1

ఒక గొప్ప జలప్రవాహము వచ్చి భూమిని ముంచునని దేవుడు నోవహును హెచ్చరించెను. “నోవహుకు దేవుడు ఆజ్ఞాపించినది ఏమనగా! నీ కుటుంబమునకు, అన్ని జంతువులకు సరిపడినంత చెక్క ఓడను నిర్మించమనెను,” దేవుడు నోవహుకు ఇచ్చిన కచ్చితమైన సూచనలతో తీరుకలేనివాడాయెను.



2


ఆ ఓడను నోవహు ఎందుకు
చేస్తున్నాడో వివరించినపుడల్లా
ప్రజలు ఆయనను
హేళన
చేసియుండియుండవచ్చును.
అయిననూ అతడు ప్రజలందరికి
దేవుని గూర్చి చెబుతూనే
ఉండేవాడు.
3


నోవహుకు గొప్ప విశ్వాసము
గలవాడు. జలప్రవాహము
ఇంతకముందు ఎన్నడు రానప్పటికి
అతడు దేవునిని విశ్వసించాడు.
త్వరలోనే నావ సమస్త
సరుకులతో నింపుటకు
సిద్ధమాయెను.
4


ఇప్పుడు జంతువుల విషయమై దేవుడు కొన్ని జంతు జాతుల నుండి ఏడు జంటలను
మరికొన్నింటిని రెండేసి జంటలను తీసుకొనెను.
5


పక్షులలో గొప్పవి మరియు చిన్నవాటిని! పొడవైన మరియు చిన్నవైన మృగములు
అన్నీ ఓడలోనికి వెళ్ళెను.
6


నోవాహు జంతువులను ఓడలో
నింపుచుండగా ప్రజలు ఆయనపై అరచి
దూషించి యుండియుండవచ్చును. ప్రజలు
దేవునికి వ్యతిరేకముగా పాపమ చేయక
మానకుండిరి. వారు ఓడలోనికి
వస్తామని అడగకుండిరి.
7


చివరికి అన్ని
జంతువులు పక్షులు
ఓడలోనికి ఎక్కెను. ఓడలోనికి
రమ్మని దేవుడు నోవహును ఆహ్వానించెను.
“నీవు మరియు నీ కుటుంబము”.
8


నోవాహు, మరియు
అతని భార్య, అతని
ముగ్గురు కుమారులు
మరియు వారి భార్యలు
ఓడలోనికి ప్రవేసించిరి. అప్పుడు దేవుడు
ఓడ తలుపులను మూసివేసెను.
9


అటుతరువాత వర్షము
వచ్చెను. గొప్ప ప్రచండ వర్షము నలభై రాత్రులు
నలభై పగలు భూమిని తడిపెను.
10


పట్టణములను
మరియు గ్రామములను
వరదనీరు ముంచెను. వర్షము ఆగినప్పుడు,
పర్వతాలు కూడా నీళ్ళ క్రింద ఉన్నాయి.
శ్వాస పీల్చుకునే ప్రతీది మరణించెను.
11


జలప్రవాహము చాలా ఎత్తునకు వచినందున
ఓడ నీళ్ళపై నడిచెను. భహుషా ఓడ
చీకటితోనిండెను, భహుషా కుదపబడెను
మరియు భహుషా భయముగా ఉండవచ్చు.
కాని ఆ ఓడ నోవాహుకు జలప్రవాహము
నుండి ఆశ్రయాన్ని ఇచ్చెను.
12


ఐదు నెలల జలప్రవాహము తరువాత, దేవుడు
పొడి గాలిని పంపెను. నెమ్మదిగా, ఆ ఓడ
ఆరారాతు పర్వతము మీద నిలిచెను. నీరు
తగ్గేఅంతవరకు నోవహూ మరొక నభైరోజులు
ఓడలోపల ఉండెను.
13


నోవాహు ఓడ యొక్క కిటికి తెరచీ ఒక కాకిని ఒక పావురము బయటకు పంపెను.
నివసించుటకు ఆరిన నేల
కనబడనందున
పావురము తిరిగి నోవహు యెద్దకు
వచ్చెను. ఒక వారము తరువాత,
నోవహూ మళ్ళీ ప్రయత్నించెను.
పావురము ఒక త్రుచింపబడిన
వలీవ ఆకును నోటిన పట్టుకుని వచ్చెను.
తరువాత వారము పావురము
వెనుతిరిగిరానందున నోవాహు
నేల ఆరినది అని
తెలుసుకొనును.
14













నోవహు మరియు గొప్ప జల[ప్రవాహము

దేవుని యొక్క వాక్యమునుండి ఒక కథ, బైబిలు [గ్రధము,

దీనిలో కనబడుతుంది

ఆదికాండము 6-10

"మీయొక్క పద ప్రవేసము కాంతిని ఇస్తుంది."
కీర్తనలు 119:130

దేవునికి తెలుసు మనము చెడుపనులు చేససిమున్నాము అని,
ఆయన వాటిని పాపము అని పిలుస్తాడు. పాపము వలన వచ్చు జీతము మరణము.

దేవుడు మనలను బహుగా[ప్రేమించి మనపాపములకు బదులుగా తన కుమారుడైన
యేసును సిలువపై మరణించుట కొరకును మరియు మన పాపముల కొరకు శిక్షను
భరించుటకును పంపబడెను. యేసే సజీవుడై పరలోకమునకు తిరిగి వెళ్ళెను. ఇప్పుడు
మన పాపమును దేవుడు క్షమించును.

నీపాపములనుంచి వెనుతిరగాలి అనుకుంటె, దేవునితో ఈలాగ్గున చెప్పుము: [ప్రియమైన
దేవా, యేసు నా కొరకు మరణించి తిరిగి సజీవుడైనావని నేను నమ్ముచున్నాను. దయచేసి
నాజీవితములోనికి రమ్ము మరియు నాపాపములను క్షమించుము ఆ విదముగా నేను కొత్త
జీవితమును పొందెదను. మరియు సదాకాలము నీతో ఉండెదను నేనీ బిడ్డగా
జీవించుటకు సహాయము దయచేయుము దేవా. ఆమెన్. యోహాను 3:16

[ప్రతీ రోజు బైబిల్ చదివి దేవునితో మాట్లాడుము!